

సిద్ధార్థ స్కూల్లో ఉత్సాహంగా ఫుడ్ ఫెస్ట్

ప్రజాశక్తి–ఆలమూరు

స్థానిక సిద్ధార్థ స్కూల్ ఆలమూరు నందు సంస్థల అధినేత కె.ముల్లారావు అధ్యక్షతన ఫుడ్డ్ ఫెస్ట్ శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధంగా ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో స్నేహ భావం, ఐకమత్యం, తనతోటివారితో పంచునే గుణాలు పెంపొందుతాయని ఆయన తెలియజేశారు. కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ ఎంఆర్.ప్రమోద్‌లాల్, టికె.సింధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఫుడ్‌ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు

బిజెపితో అంటకాగేవారిని సాగనంపండి

పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల పిలుపు

ప్రజాశక్తి– రాజమహేంద్రవరం ప్రతినిధి, చాగల్లు

బిజెపితో అంటకాగేవారిని రానున్న ఎన్నికల్లో సాగనంపాలని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల ప్రజలకు పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా చాగల్లులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండను నిర్వహించారు. అలాగే కాకినాడ జిల్లా తునిలో రోడ్‌షోలో ఆమె పాల్గొన్నారు. చాగల్లులో జరిగిన రచ్చబండలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళితుల సమస్యలు, చాగల్లు షుగర్‌ఫ్యాక్టరీ మూత వల్ల ఉపాధి కోల్పోయిన వారి సమస్యలను పలువురు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదని పలువురు వాపోయారు. దళిత మహిళ హోం మంత్రిగా ఉన్నారని, ఆమె నియోజకవర్గంలోనే దళితులకు రక్షణ లేకుండా పోయిందని దళిత నాయకుడు బొంత శ్యామ్‌ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రవాణారంగ కుదేలైందని ఆ రంగ కార్మికులు ఆమె వద్ద సమస్యలను ఏకరువు పెట్టారు.

ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి షర్మిల మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఇద్దరు బిజెపికి తొత్తులుగా ఉన్నారన్నారు. వారి స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను బిజెపి వద్ద తాకట్టు పెనట్టారన్నారు. బిజెపితో పొత్తు కోసం ఇరుపార్టీలు తహతహలాడుతున్నాయన్నారు. విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపి పక్షాన చేరే వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, వైసిపిలకు ఓటు వేస్తే బిజెపికి ఓటు వేసినట్టేనన్నారు.కొవ్వూరు ఎంఎల్ఎ తానేటి వనతి హోం మంత్రిగా ఉండి కూడా దళితులపై దాడులను ఆపలేకపోతున్నారన్నారు. వైసిపి నాయకుల అన్యాయాలను ప్రశ్నించిన వారిపై దాడులు పెరిగాయన్నారు. హత్యలకూ వారు వెనకాడట్లేదన్నారు. ధరలను అదుపుచేయడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సంక్షేమ పథకాల పేరుతో



తూర్పుగోదావరి జిల్లా చాగల్లులో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వైఎస్.షర్మిల

పావలా ఇచ్చి రూపాయి లాక్కుంటున్నారన్నారు. కుటుంబంలో ప్రతి బిడ్డకూ అమ్మ ఒడి అని చెప్పి ఒక బిడ్డకు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం రూ.13 వేలు ఇస్తుందన్నారు. సర్కారు కల్తీ మద్యంతో సామాన్యుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. ఆర్‌బికెలున్నా రైతులకు మాత్రం భరోసా లేకుండా పోయిందన్నారు. టిడిపి హయాంలో 7 వేల పోస్టులతో డిఎస్‌సి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారన్నారు. ఆ సమయంలో బాబు హేళన చేసిన జగన్, ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో చేసిందేమిటి? అని ప్రశ్నించారు. దగా డిఎస్‌సితో నిరుద్యోగులను మోసం చేశారన్నారు. చాగల్లులో షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని చెప్పి, ఐదేళ్లయినా నేటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదు జగనన్నా? అని ప్రశ్నించారు. వైఎస్ఆర్ వారసులు అంటే హామీలు ఇచ్చి మోసం చేయడమా? అని అన్నారు. ఇసుక, మద్యం, భూ కుంభకోణాల ద్వారా సంపాదించిన డబ్బును రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం విచ్చలవిడిగా పంచనుందన్నారు. డబ్బులు తీసుకున్నా... ఓటు మాత్రం ఆలోచించి వేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు కల్పన, పోలవరం ప్రాజెక్టు, ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ ద్వారానే వస్తాయనేది గుర్తు చేసుకోవాలన్నారు. మోసపూరిత ప్రలోభాలకు లొంగకుండా రాష్ట్ర భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌కు ఓటువేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మొదటి సంతకం ప్రత్యేకహోదా ఫైలుపైనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జెడి.శీలం, రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, సుంకర పద్మశ్రీ, ఎ.అరుణకుమారి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దివీస్‌ను ఏ బంగాళాఖాతంలో కలిపారు?

దివీస్ పరిశ్రమను జగన్మోహన్‌రెడ్డి బంగాళాఖాతంలో కలుపుతానన్నారని, ప్రతిపక్షంలో ఉండగా ఉద్యమాలు చేసి ముఖ్యమంత్రి అయ్యాక ఆ పరిశ్రమకు దగ్గరుండి మరీ అనుమతులిచ్చారని విమర్శించారు. దివీస్‌ను ఏ బంగాళాఖాతంలో కలిపారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. తుని రోడ్‌షోలో పాల్గొన్న షర్మిల స్థానిక మంత్రి దాడిశెట్టి రాజాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇసుకవ్యాపారంలో, గుట్కా వ్యాపారాలు చేస్తూ రాజా జేబులు నింపుకుటున్నారన్నారు. బయట మద్యాన్ని తెచ్చి రెట్టింపు రేట్లకు అమ్ముకుంటున్నారన్నారు. ఆయన పేరు దాడిశెట్టి రాజా కాదు అనుభవించు రాజా అంట కదా? అంటూ ఎద్దేవా చేశారు. బాబు అమరావతి పేర 3డి సినిమా చూపిస్తే జగన్ మూడు రాజధానుల పేర కాలయాపన చేశారన్నారు. చివరికి రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న బెజెపితో బాబు, జగన్‌లు దోస్తీ కడుతున్నారన్నారు. కేంద్రం నుంచి రూ.10 లక్షల కోట్లు రావాల్సి ఉందని, దీనిపై ఎంత నిధులు వచ్చాయో ప్రభుత్వ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఘనంగా అంగన్‌వాడీల విజయోత్సవ సభ

ప్రజాశక్తి–అమలాపురం

నలభై రెండు రోజులు సమ్మె చేసి విజయం సాధించిన అంగన్‌వాడీలు జిల్లా విజయోత్సవ సభ అమలాపురంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు బండి వెంకటలక్ష్మి అధ్యక్షత వహించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, అంగన్ వాడీల రాష్ట్ర అధ్యక్షులు జి.బేబీ రాణి, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు, సిఐటియు జిల్లా కార్యదర్శులు జి. దుర్గాప్రసాద్, అంగన్‌వాడీల యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.కృష్ణవేణి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పెంకె వెంకటేశ్వరావులు మాట్లాడుతూ 42 రోజులు చేసిన సమ్మెలో 100శాతం అంగన్‌వాడీలు టెంట్ లో వున్నారని ఇది చాలా గొప్ప విషయం అన్నారు. 42 రోజులు అంగన్వాడీలు సమ్మె చేస్తే ముఖ్యమంత్రి జగన్ స్పందించని పాలకునిగా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. అంగన్‌వాడీలను ఎస్మా చట్టం లోకి తీసుకొస్తూ జిఒ తీసుకుని రావడం ఈ ప్రభుత్వ దుర్మార్గానికి నిదర్శనం అన్నారు. ఒక్కొక్కరికీ రోజుకు రూ.200 వరకు ఛార్జీలకు ఖర్చు అయినా వెనకాడకుండా అప్పులు చేసి టెంట్లకు వచ్చి సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు. సమ్మె కి సహకరించిన లబ్ధిదారులకు, సోదర ప్రజా సంఘాలకు, రాజకీయ పార్టీలకు, పోలీసు వారికి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారికి, ప్రజలకు జిల్లా అంగన్వాడీ వర్కర్స్%ఆ% హెల్పర్స్ యూనియన్ తరపున ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు వరలక్ష్మి, అంగన్‌వాడీ ప్రాజెక్టు, సెక్టార్ నాయకులు దుర్గమ్మ, పి. అమూల్య, బేబీ గంగరత్నం, విజయలక్ష్మి, సుజాత, రాణి, కె.వెంకటలక్ష్మి, మహేశ్వరి, సుధారాణి, జి.కమల, సూర్య కళ, రత్నకుమారి, సూర్య కుమారి జిల్లా నుంచి అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.



సభలో పాల్గొన్న ఎంఎల్‌సి ఐవి, ప్రజాసంఘాల నాయకులు

ఆకట్టుకున్న జెవివి సైన్స్ కళాజాతా

ప్రజాశక్తి–అమలాపురం

అమలాపురం స్థానిక గడియార స్తంభం సెంటర్ లో శనివారం జన విజ్ఞాన వేదిక నిర్వహించిన కళాజాతా అందరినీ ఆకట్టుకుంది. గేయాలు, సైన్స్ రూపకాలు, నాటికల ద్వారా 21 మంది కళాకారులు 2 గంటల పాటు ప్రదర్శన నిర్వహించారు. కళాజాత ముందు సభ జరిగింది. జిల్లా జెవివి అధ్యక్షుడు డాక్టర్ ఇ.ఆర్.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా చైర్ పర్సన్ రెడ్డి నాగేంద్రమణి, ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ రావు, పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వర రావు, రాష్ట్ర జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ స్టాలిన్, ఛాంబర్ అధ్యక్షులు కల్వకోలను తాతాజీ పాల్గొని ప్రసంగించారు. కళాజాతాకు రాష్ట్ర జెవివి నాయకులు జి.మురళీధర్ నాయకత్వం వహించారు. జిల్లా జేవీవీ కార్యదర్శి ఖాజా మొహిద్దీన్ స్వాగతం పలికారు. అమ్మ, కొడుకులు అందరూ అన్నదమ్ములే, సుందర భారతం అందరిదీ అంటూ గొంతెత్తి పాడారు.



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

చొప్పెళ్లలో 'ఆసరా' సంబరాలు

ప్రజాశక్తి – ఆలమూరు

మండలంలోని చెముడులంక, నవాబుపేట, చొప్పెల్ల, మడికి, బడుగువానిలంక, మోదుకూరు, నర్సిపూడిలకు సంబంధించి చొప్పెల్లలో జరిగిన వైఎస్ఆర్ 4వ విడత ఆసరా సంబరాల్లో శుక్రవారం ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలో 1654 డ్వాక్రా గ్రూపులలో 16,540 మంది డ్వాక్రా మహిళలకు 15 కోట్ల 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మండల వైసిపి కోఆర్డినేటర్ తమ్మన శ్రీనివాసు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి, ఎఎంసి చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, నెక్కంటి వెంకటరాయుడు, మాజీ ఎంపీపీ తోరాటి రాంబాబు సర్పంచ్ దంగేటి చంద్రకళ భాపణయ్య, ఎంపిడిఒ ఎ.మేరీ రోజ్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పనుల పరిశీలన

ప్రజాశక్తి–ఆత్రేయపురం

ప్రభుత్వం సమగ్రంగా నిర్వహిస్తున్న భూ సర్వే రాళ్ల ప్లాంటేషన్ పనులను కొత్తపేట ఆర్‌డిఒ జివివి.సత్యనారాయణ శుక్రవారం పరిశీలించారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రీ సర్వే పనులను చేయాలన్నారు. సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం ర్యాలి గ్రామములో జెడ్‌పి ఉన్నత పాఠశాల లో ఉన్న 8 పోలింగ్ కేంద్రా లను సందర్శించి తాగునీరు, ర్యాంప్, విద్యుత్ సదుపాయం వంటి మౌలిక సదుపాయములను పరిశీలించారు. తహశీల్దార్ కార్యాలయం నందు ఎన్నికల నియమావళిని అనుసరించి, సెక్టారల్, బూత్ లెవెల్ అధికారుల తోను సమావేశం నిర్వహించారు.



పనులను పరిశీలిస్తున్న కొత్తపేట ఆర్‌డిఒ సత్యనారాయణ



దాతకు చిత్రపటం బహూకరణ

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి –మామిడికుదురు.

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు నరసాపురానికి చెందిన రాయపురెడ్డి సత్యనారాయణ, శిరీష దంపతుల పెళ్లి రోజు ప్రతి ఏటా మే –27న అన్నదానం నిమిత్తం రూ.10,116 విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్, ఇఒ జి.మాధవి శుక్రవారం తెలిపారు. ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, ఆలయ ముఖ్య అర్చకులు గొడవర్తి శ్రీనివాస్, సిబ్బంది దాత దంపతులకు స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదాలు అందజేశారు.

'కలువచర్ల'లో బాబు ష్యూరిటీ

ప్రజాశక్తి–ఆలమూరు

కలువచర్లలో ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు తనయుడు, యువ నాయకుడు బండారు సంజీవ్, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అరెస్టు కాకుండా ఆయనకి కేంద్రం నుంచి భరోసా ఉంది.. మనకేదీ.? భరోసా..!!

నిర్బంధాలపై ఆశాల నిరసన



మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల ధర్నా

ప్రజాశక్తి–యంత్రాంగం

ఆశా వర్కర్లు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం భగ్నం చేసిన పోలీసులు తమ నాయకులను ఎక్కడ దాచారో తెలపాలంటూ జిల్లాలోని మండలాల్లో ఆయా తహశీల్దార్ కార్యాలయాల వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు.

మండపేట ఆశా కార్యకర్తలు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం భగ్నం చేసిన పోలీసులు తమ నాయకులను ఎక్కడ దాచారో తెలపాలంటూ మండపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆశా కార్యకర్తలు శుక్రవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఆశా కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. సిఎం జగన్‌ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఇప్పటికే పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ఈ విధానంలో వ్యవహరిస్తుండడం పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా గహనిర్బంధాలు, అక్రమ అరెస్టులు ఆపేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. **రామచంద్రపురం** ఆశా కార్యకర్తలపై జగన్ ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి నిర్బంధాన్ని విధించడం పట్ల నిరసనలు తెలిపారు. 9, 10 తేదీల్లో ప్రభుత్వ కార్యక్రమాలను ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విధులను బహిష్కరిస్తున్నామని రామచంద్రపురం మండల అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. రామచంద్రపురం తహశీల్దార్ ఆఫీస్ వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. ఆశా నాయకులు సుభాషిణి, దేవి, గీత, లేనినా మాట్లాడారు. టిడిపి, జనసేన నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ ధర్నాలో ఆశ నాయకులు హేమ,పుష్ప, రమణి సుజాత, ప్రసన్న మరియు ద్రాక్షారామ, వెల్ల, రామచంద్రపురం పిహెచ్‌సి ఆశ వర్కర్స్ పాల్గొన్నారు. కె.గంగవరం మండలంలోని ఆశా వర్కర్ లు శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కుందూరు, దంగేరు, పేకేరు తదితర గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. **మామిడికుదురు** ఆశా కార్యకర్తలు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం భగ్నం చేసిన పోలీసులు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మామిడికుదురు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆశా కార్యకర్తలు శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమలో సిహెచ్.దుర్గాదేవి, ఎం.రత్నకుమారి, డి. కామేశ్వరి, పావని తదితరులుపాలుగున్నారు. **ఆలమూరు** ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చకుండా ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు సరి అయినది కాదని అలాగే ఆశా వర్కర్స్ కి న్యాయం జరిగే లా ప్రభుత్వం కృషి చేయాలంటూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద స్థానిక ఆశ వర్కర్లు నిరసన చేపట్టారు. అలాగే ఆశా వర్కర్ల మండల అధ్యక్షులు కె.పోసమ్మ, ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు పాల్గొని వర్కర్స్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మెమోరాండంతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** ఆశా వర్కర్లు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం భగ్నం చేసిన పోలీసులు తమ నాయకులను ఎక్కడ దాచారో తెలపాలంటూ కపిలేశ్వరపురం తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆశా వర్కర్లు నిరసన చేపట్టారు.అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. మండల ంలోని గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు పాల్గొన్నారు. **కాట్రేనికోన** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడ చేపట్టిన ఆశా కార్యకర్తలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అక్రమ అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపాలని చూడడం సిగ్గుచేటని ఆశా కార్యకర్తలు విమర్శించారు. శుక్రవారం ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల, అధ్యక్ష కార్యదర్శులు విప్పర్తి మోహన్ రావు, విత్తనాల రాంబాబు, గోడ దుర్గా, సింహాచలం తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మండలంలోని ఆశ వర్కర్లు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా యూనియన్ నాయకులు అరెస్టు చేసి నిర్బంధించారు. వారిని వెంటనే విడుదల చేయాలని ఆశా వర్కర్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. **ఉప్పలగుప్తం** తమ న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలంటూ ఆశా కార్యకర్తలు చేపట్టిన ఆందోళనకొనసాగించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆశా కార్యకర్తలు ఆందోళన చేపట్టి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ టి.మల్లికార్జున రావుకు అందజేశారు. ఆందోళనకు ఎఐసిసి కోఆప్షన్ సభ్యులు చీకట్ల అబ్బాయి సందర్శించి సంఘీభావం తెలిపారు. ఆందోళనలో ఆశా కార్యకర్తలు కె. సుభాషిణి, డి.శైలజ, డి.వరలక్ష్మి, జి. మమత, ఆర్.సమత, బి.దుర్గా భవాని,కె.ఆదిలక్ష్మి, సిహెచ్.ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** చర్చలకు పిలిచి రాష్ట్రస్థాయి నాయకురాలను అరెస్టు చేయడం దుర్మార్గపు చర్యని ఆశా వర్కర్స్ జిల్లా నాయకురాలు ఎస్తేరు రాణి అన్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలంటూ శుక్రవారం అంబాజీపేట తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్స్ పరిష్కరించేంత వరకు జాతీయస్థాయి కార్యక్రమాలు బహిష్కరిస్తామని తీర్మానం చేశారు. మండల అధ్యక్షురాలు ఇ.మేరీ ప్రమీల, ఎస్.వరలక్ష్మి, పి.స్వరూప రాణి,సుజాత, మండల అశా వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.



ఆలమూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆశా వర్కర్ల నిరసన



మండపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఆశాలు



సిఐటియు ఆధ్వర్యంలో కాట్రేనికోన తహశీల్దార్ కార్యాలయ వద్ద ..

ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష

ప్రజాశక్తి–అమలాపురం

స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కచ్చితత్వంతో కూడిన ఓటరు జాబితా రూపకల్పనకై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతిని ధులు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఓటర్ల జాబితా లోని లోపాలను రాజకీయ పార్టీలు ప్రతినిధులు గుర్తించి తమ దష్టికి తీసుకువచ్చినట్లయితే ఈ నెల 20 లోగా చేర్పులు మార్పులు చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు తదుపరి మార్చి 5న నివేదికను రూపొందిస్తారన్నారు. మరణించిన ఓటర్ల విషయంలో తప్పనిసరిగా మరణ ధ్రువపత్రాన్ని సమర్పించిన యెడల నోటీస్ అందించి ఓటు తొలగించడం జరుగుతుందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సందేహాలను ఆయన సందర్భంగా నివత్తి చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఉన్న రాజకీయ పార్టీల సూచనలను పరిగణనలో తీసుకొని తగు చర్యలు చేపడతామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిం చడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంచే దిశగా స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఓటు హక్కు ప్రాముఖ్యత, విలువ వినియోగం పై అవగాహన కార్యక్రమాలను ఏర్పా టు చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాలలో కూడా రాజకీయా పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యంవహించి జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు భారతీయ జనతా పార్టీ ప్రతినిధి దూరి రాజేష్, వైసిపి ప్రతినిధి సంసాని నాని, టిడిపి తరపున అల్లాడి స్వామి నాయుడు సిపిఎం తరపున కారెం వెంకటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పి.పవన్ సురేష్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ శుక్లా

వెట్టి నిర్మూలనపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి–అమలాపురం

స్థానిక బ్యాంకు కాలనీ కార్మిక శాఖ కార్యాలయం నుండి ఎర్ర వంతెన మీదుగా ముమ్మిడి వరం గేటు వరకు సహాయ కార్మిక కమిషనర్ ఆధ్వర్యంలో వెట్టి చాకిరీ నిర్మూలన దినంగా పాటిస్తూ అవగాహనా ర్యాలీని జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి.నాగలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్బంధిత కార్మికులు, బాల కార్మి కుల మానవ అక్రమ రవాణా వంటి కొన్ని నిబంధనలు చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరాలన్నారు. బాండెడ్ లేబర్‌తో సహా అన్ని రకాల హ్యూమన్ ట్రాఫికింగ్ నేరాలను నిర్మూలించి, అన్ని రకాల మానవ అక్రమ రవాణా వెట్టిచాకిరీ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని దక్పథంతో ప్రభు త్వం ముందడుగు వేసిందన్నారు. 1976 ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి నిర్మూలన దినంగా పాటిస్తోంద న్నా రు. ఆమేరకు సహాయ కార్మిక కమిషనరు డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ ఆఫీసర్ కోనసీమ జిల్లా వారి అధర్యంలో వెట్టి చాకిరీ నిర్మూలన దినంగా పాటి స్తూ ర్యాలీ నిర్వహించారు. తదుపరి కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండపేటసహాయ కార్మిక అధికారి జి. లక్ష్మి స్నేహ, విద్యా శాఖ అధికారి డి.రమేష్ బాబు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుంచి శ్రీనివాస్, కార్మిక శాఖ,విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్

స్థలాలు చూపించాలని తహశీల్దార్‌కు వినతి

ఉప్పలగుప్తం : ఆరు నెలల క్రితం తమ గ్రామంలోని 54 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు కానీ స్థలాలు నేటికీ చూపలేదంటూ సన్నవిల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు శుక్రవారం తహశీల్దార్ టి.మల్లికార్జునరావుకు వినతిపత్రం అందజేశారు. ఇందులో కొంతమంది లబ్ధిదారులకు గొల్లవిల్లి, భీమనపల్లి, పెదకాడవిల్లి గ్రామాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చినట్టు ఇళ్ల పట్టాలపై రాసి ఉందన్నారు. కానీ ఇళ్ల స్థలాలు మాత్రం చూపలేదన్నారు..స్థలాలు చూపలేని కారణంగా ప్రస్తుతం చేస్తున్న ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు అవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని సంబంధిత అధికారులు పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు.



సలహా మండల సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ

ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి–రామచంద్రపురం

కోటిపల్లి నుంచి మసకపల్లి వరకు ఇసుక అక్రమ రవాణాపై చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్యనారాయణ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్ర కార్యాలయంలో సలహా మండలి సమావేశం సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ప్రస్తుతం దాళా వరి నాట్లు పూర్తయిన సందర్భంగా రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు వాడవలసిన ఎరువులు పురుగుమందులపై చర్చించారు. అనవసరమైన మందులను ఉపయోగించరాదని ఖర్చులు తగ్గించుకోవాలని వ్యవసాయ అధికారి బి.రవి సూచించారు. అనంతరం స్వర్గీయ మాజీ ప్రధాని పివి.నరసింహారావుకు, వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌కు భారతరత్న పట్ల హర్షం వ్యక్తం చేశారు . సమావేశంలో సలహా కమిటీ సభ్యులు అన్ని గ్రామాల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. అనంతరం ఇసుకతవకాలపై చర్యలు తీసుకోవాలని, సాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని, పశుసంవర్ధక శాఖ అధికారులు తప్పనిసరిగా సమావేశానికి రావాలని తీర్మానాలు చేశారు.

నేరాలు ఘోరాలు



గోడ మధ్యలో ఇరుక్కుని మృతి చెందిన శివ సుబ్రహ్మణ్యం (ఫైల్)

గోడ మధ్యలో ఇరుక్కుని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని స్థానిక సుబ్రమణ్య భారతి వీధిలో పశువుల ఆసుపత్రి సమీపంలో గురువారం రాత్రి ఒక వ్యక్తి తన స్వగృహం గోడ మధ్యలో ఇరుక్కుని దుర్మరణం చెందాడు. శుక్రవారం ఉదయం ఇంటి పక్కన ఉన్న స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ శేరు నూకరాజు తెలిపిన వివరాల ప్రకారం..సుబ్రహ్మణ్య భారతి వీధిలో ఉన్న గిదా శివ సుబ్రహ్మణ్యం (38) మద్యం సేవించి తన ఇంటి పైన గోడపై రోజూ పడుకునేవాడు. గురువారం రాత్రి ఒంటిగంట సమయంలో పడుకున్న శివ జారి తన ఇంటి గోడ పక్కింటి గోడ మధ్యలో ఇరుక్కుపోయి మరణించాడు.

సచివాలయ ఉద్యోగులపై దాడి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక జగ్గయ్య చెరువులో 11వ వార్డు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రాంప్రసాద్, మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణిపై ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తి దాడి చేశారు. సచివాలయంలో ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్‌లైన్ సమస్యలు తలెత్తిసర్వర్ నెమ్మదిగా ఉండడంతో రిజిస్ట్రేషన్ కోసం సచివాలయం దగ్గర ఎక్కువ సమయం పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం జగ్గయ్యచెరువు ప్రాంతానికి చెందిన భవాని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రాంప్రసాద్‌పై కోపోద్రేకానికి గురైంది. అక్కడే ఉన్న మహిళా కానిస్టేబుల్ సంధ్యారాణి మందలించే ప్రయత్నం చేస్తే ఆమె పైన దూషణకు దిగింది. ఇంతలో ఆమె సోదరుడు తేజ వచ్చి సచివాలయ ఉద్యోగి రాంప్రసాద్‌పై చేయి చేసుకున్నాడు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగి గాయాలయ్యాయి. దీంతో సచివాలయ ఉద్యోగులు తమపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మురళీమోహన్ తెలిపారు.



బుచ్చిబాబు సత్కరిస్తున్న అంబాజీపేట టిడిపి శ్రేణులు

'దాట్ల'కు టిడిపి శ్రేణుల సత్కారం

ప్రజాశక్తి-అంబాజీపేట

ముమ్మిడివరం టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ దాట్ల బుచ్చిబాబుకు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ముమ్మిడివరంలో పి.గన్నవరం నియోజవర్గ టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి బుచ్చిబాబుకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, టిడిపి రాష్ట్ర సంచార జాతుల ఎంబిసి డైరెక్టర్ యడ్లపల్లి తుక్కియ్య, ముక్కామల మాజీ ఎంపిటిసి సభ్యురాలు ధనికొండ శ్రీను, మోకా శ్రీను, సంచార జాతుల నాయకుడు దనికొండ నల్లయ్య, మాజీ సర్పంచ్ చెయ్యేటి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.



బి.దొడ్డవరం లో కార్యకర్తల పరిచయ వేదిక లో విప్పర్తి

వైసిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి-మామిడికుదురు

వైసిపి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి విప్పర్తి వేణుగోపాల్ కోరారు. మొగలికుదురు, పాశర్లపూడిలంక, బి దొడ్డవరం గ్రామాలలో శుక్రవారం కార్యకర్తల పరిచయ వేదిక లో పాల్గొన్నారు. రెండు లంక గ్రామాలకు ప్రధాన ఆర్ అండ్‌బి రహదారి గత నాలుగేళ్లగా ఆధునికీకరణకు నోచుకోక పోవడంతో నిత్యం అవస్థలుపడుతున్నామని సర్పంచ్‌తో పాటు పాటు కార్యకర్తలు విప్పర్తికి విన్నవించారు ఈ రోడ్డు ఆధునికీకరణపై దృష్టి సారిస్తే అందరూ పార్టీకి అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చెల్లు బోయిన శివ రామ సుబ్రహ్మణ్యం, కడి అరుణకుమారి, కొమ్ముల రాము, జక్కంపూడి తాతాజీ, తొరం భాస్కర్రావు, నెల్లి దుర్గా ప్రసాద్, చిక్కం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

యానాం నూతన ఎస్‌పిగా రాజశేఖరన్

ప్రజాశక్తి - యానాం

యానాం నూతన ఎస్‌పిగా రాజశేఖరన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్‌పిగా పని చేసిన రఘునాయగం బదిలీపై పుదుచ్చేరి వెళ్లడంతో ఆయన స్థానంలో రాజశేఖరన్ బాధ్యతలు చేపట్టారు. సిఐ షణ్ముగం, ఎస్ఐలు శేరు నూకరాజు, కట్టా సుబ్బరాజు, ఇతర పోలీస్ సిబ్బంది రాజశేఖరన్‌ను కలిసి అభినందించారు.

రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా వ్యాప్తంగా రహదారి ప్రమాదాలు పొంచి ఉన్న ప్రాంతాలను లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టి నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాలులో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం కమిటీ సభ్యులతో జిల్లా జెసి అధ్యక్షతన నిర్వహించారు. తొలుతగా గత సమావేశంలో తీర్మానించిన అంశాలపై కమిటీ సభ్యులు తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగు తున్న బ్లాక్ స్పాట్లు జంక్షన్లు గుర్తించి నివారణ చర్యలు ఇంజినీర్ల సహ కారంతో చేపట్టాలని సూచించారు. రోడ్డు మార్జిన్లు బలోపేతం, హైమాస్క్ లైటింగ్ ఏర్పాట్లు, స్పీడ్ బ్రేకర్లు రేడియం స్టిక్కర్లు వంటి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు చేపడుతూ ప్రమాదాలను నిలువరించాలని స్పష్టం చేశారు. అవసరమైనచోట్ల వైద్య ఆరోగ్యశాఖ ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, రావులపాలెం లో మాదిరిగా పాఠశాలల్లో రహదారి భద్రత క్లబ్బులు ఏర్పాటుచేసి రహదారి భద్రత నియమాలు పై అవగాహన జిల్లావ్యాప్తంగా పెంపొందించాలన్నారు.జొన్నాడ - రావులపాలెం బ్రిడ్జి దిగువున రావులపాలెం వైపు పల్లంగా ఉండి ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయని వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమా దాలు జరిగిన సందర్భంలోఇ డీటెయిల్ యాక్సిడెంట్ రిపోర్ట్ సమర్పించిన యెడల ప్రమాదం జరగడానికి గల కారణాలను అన్వేషించి మరలా ప్రమాదాలు పునరావతం కాకుండా పటిష్టమైన నివారణ చర్యలను చేపట్టాల న్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లు జంక్షన్ లో వద్ద పటిష్టమైన నిఘా వ్యవస్థ లను ఏర్పాటు కారణాలను విశ్లేషించి నివారణ చర్యల ద్వారా ప్రాణనష్టాన్ని అరికట్టాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించి మద్యం సేవించి వాహనాలు నడపకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖను ఆదేశించారు. రోడ్లు ఇరుకుగా ఉండి ప్రమాదాలు జరుగు తున్న చోట్ల రోడ్లను వెడల్పు చేయా లని ఆర్ అండ్ బి అధికారులు ఆదేశించారు. 35వ రహదారి భద్రత మాస ఉత్సవాల పురస్కరించుకుని కళాశాలలు ఆటో డ్రైవర్లకు జాతీ య రహదారి భద్రత నియమాలు పట్ల స్కూళ్ళు, కాలేజీల్లో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు వాహన చోదకులతో ర్యాలీలు రహదారి ప్రమాదాల నివారణకు సూచనలు నెల రోజులపాటు రవాణా శాఖ కార్యక్రమాలు రోడ్డు భద్రతపై రవాణా శాఖ ఫోకస్ పెట్టిందనీ మాసోత్సవాలు విజయవంతం



సమావేశంలో పాల్గొన్న జెసి తదితరులు

కావడానికి వివిధ శాఖలు అధికారులు సమన్వయం వహించాలన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఈ మాసోత్సవాలను పోలీసు, ఆర్ అండ్ బి నేషనల్ హైవేస్, వైద్య, ఆరోగ్య , రవాణా శాఖ అధికారులు భాగస్వామ్యం తో నిర్వహిస్తున్నారన్నారు.. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కళాశాలల విద్యార్థులతో వాకాన్ ఉంటుందని హెల్త్ చెకప్లో భాగంగా డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని. రహదారి భద్రతపై మోటారు వాహనాల సవరణ చట్టం 2019 ప్రకారం కొత్తగా వచ్చిన నిబంధనలను వివరిస్తారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అడ్మిన్ ఎస్‌పి ఎస్.ఖాదర్ బాషా, ఆర్ అండ్ బి ఎస్ఇ. బి.రాము, పంచాయతీరాజ్ ఎస్ఇ కె.చంటిబాబు, జిల్లా రవాణా అధికారి డి.అశోక్ ప్రతాపరావు, జాతీయ రహదారుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగాఇ పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను అధికారులు, వైద్య సిబ్బంది పంపిణీచేశారు. వివరాలు ఇవి..

అమలాపురం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స వంలో భాగంగా ఫిబ్రవరి 9న జిల్లాలో 1-19 సంవత్సరాల వయ స్సు గల యువతీ యువకులకు ఆల్బెండజోల్ మాత్రలను మ్రింగించే కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ శుక్రవారం స్థానిక కొంకాపల్లి జవహర్లాల్ నెహ్రూ పురపాలక సంఘ ఉన్నత పాఠశాల నందు ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, పురపాలక సంఘ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, 20వ వార్డు కౌన్సిలర్ సత్యలక్ష్మి, 19వ వార్డు కౌన్సిలర్ చిక్కాల రాంబాబు, పురపాలక సంఘ కమిషనర్ ఎస్.మనోహర్ తదితరులు పాల్గొన్నారు. అమలాపురంలో ఆదిత్య స్కూల్ కామనగరువు నందు డీవార్మింగ్ డే సందర్భంగా ప్రిన్సిపల్ రాంప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ సుధ అద్వర్యం లో స్కూల్ నందు విద్యార్థులకు అల్బెన్డజోల్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు నేషనల్ డీ వార్మింగ్ డే ఆకతి ప్రదర్శించారు.కార్యక్రమం లో స్కూల్ సిబ్బంది, హెల్త్ సెక్రటరీ అన్నపూర్ణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండపేట పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం స్థానిక రాజీవ్ గహకల్ప కాలనీలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పియంపి అధ్యక్షులు కోన సత్యనారాయణ, మండిపూడి చంద్రశేఖర్, సుంకర బాలాజీ,పి చౌదరి పాల్గొన్నారు.

ముమ్మిడివరం నగర పంచాయతీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పాఠశాలలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి యోగితా లక్ష్మీ అధ్యక్షతన జరిగిన నులిపురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి దుర్గారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్.పరిమళ, హెల్త్ సూపర్ వైజర్ సంపూర్ణ ఫార్మసిస్ట్ సత్యనారాయణ ఆరోగ్య



ముమ్మిడివరం నగరపంచాయతీ జెడ్‌పి బాలికోన్నత పాఠశాల్లో నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న జిల్లా వైద్యాధికారి

కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండలంలోని అంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఉన్న 1-19సం. వయస్సు గల చిన్నారులకు విద్యార్థులకు వైద్యాధికారుల పర్యవేక్షణలో శుక్రవారం నులిపురుగుల నివారణకు ఆల్బండాజోలు మాత్ర మింగించారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను పరిశీలించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాబోయే ఎన్నికల్లో అన్ని పోలింగ్ స్టేషన్ల లోను మౌలిక వసతులు పరిశీలించాలని ఆర్‌డిఒ సుధాసాగర్ సూచించారు. ఆయన శుక్రవారం సెక్టార్ అధికారులు, పోలీసు అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పోలింగ్ స్టేషన్లలో కనీస సదుపాయాలు, భవనము భౌతిక స్థితి, అప్రోచ్ రోడ్డు, ర్యాంప్ తాగు నీరు, విద్యుత్, టాయిలెట్స్ తదితర సౌకర్యములపై చర్చించారు. సౌకర్యాలు లేని యెడల తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై ఓటర్లకు అవగాహన కల్పించవలసినదిగా సెక్టార్ అధికార్లకు సూచించారు. నియోజక వర్గములో పోలింగ్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక ప్రాంతములు ఏమైనా ఉన్నచో గుర్తించి వెంటనే వాటిపై నివేదిక ఇవ్వాలన్నారు . ఇవిఎం మిషన్లు పని చేయు విధానముపై సెక్టార్ అధికారులకు సూచనలు ఇచ్చారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే బస్సులకు రూట్స్ తనిఖీ చేయవలసినదిగా తెలియజేశారు. సెక్టార్ అధికారులు ఏ ఏ పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసింది వివరించాలన్నారు.

'జగన్నాయకులపాలెం'లో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని జగన్నాయకులపాలెం గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపిపి అంబటి భవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న చేపట్టిన ఆరోగ్య సురక్ష గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ సాధ్య రాజేష్ కుమార్, గ్రామ సర్పంచ్ ఎ.రామకృష్ణ, ఎంపిడిఒ, ఇఒపిఆర్‌డి, ఎంపిటిసి సభ్యులు బల్ల సుధాకర్, బోనం వీరబాబు ద్రాక్షారామ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రశాంతి, కంటి వైద్య నిపుణులు కోటేశ్వరరావు, వార్డు సభ్యులు సచివాలయ సిబ్బంది గృహసారథులు వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి భవాని

పీవీకి భారతరత్న ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-మండపేట

మాజీ ప్రధాని పివి.నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల పట్టణ బ్రాహ్మణ సంఘం హర్షం వ్యక్తం చేసింది. శుక్రవారం బ్రాహ్మణ సత్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తొలిసారిగా తెలుగు జాతికి చెందిన వ్యక్తికి భారతరత్న ఇవ్వడం ఆనందంగా ఉందని బ్రాహ్మణ సంఘ నాయకులు శివకోటి శేష సుబ్రహ్మణ్యం అన్నారు. పివి ప్రవేశ పెట్టిన ఆర్థిక సంస్కరణలు నేటికీ అమలవుతుండటంతో ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘ ప్రముఖులు జివిఎస్.భగవాన్, ఏడిద సత్యనారాయణ, కె.భాస్కర రామరాజు తదితరులు పాల్గొన్నారు.

కలుపు మందు పిచికారీపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఎఫ్ఎంసి పురుగుల ముందు కంపెనీ వారి ఉత్సవలు సందర్భంగా శుక్రవారం మండలంలోని ర్యాలి, జేగురుపాడు, గంగ్రేడు, ఎస్.పాలెం గ్రామాలలో కలుపు మందుపై రైతులకు అవగాహన కల్పించారు. ఎఫ్ఎంసి నూతన ఉత్పత్తులయిన వయోబిల్ అనే కలుపు మందు వరిపై ఏవిధంగా పని చేస్తుందని 2800 రైతులకు ప్రత్యక్షముగా మరియు వర్చువల్‌లో రైతులకు చూపించి ఆ మందు వాడకంపై రైతులుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఆంధ్ర మరియు ఒడిశా డి ఎం.గోపినాథ్, కిరణ్ కుమార్, శ్రీనివాసు, రాజేష్, యువ కిషోర్, చిట్టిరాజు, లోకల్ మార్కెటింగ్ సహాయకులు పాల్గొన్నారు.

పంట నమోదు వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

రబీ పంటకు సంబంధించి పంట నమోదు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ సలహా మండల చైర్ పర్సన్ పుట్టా కృష్ణమూర్తి పేర్కొన్నారు. మండలం లోని వడ్లమూరు రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేసంలో ఛైర్‌పర్సన్ కృష్ణమూర్తి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి కెవిఎస్. రమేష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు, పిఎం కిసాన్ పథకం, రైతు భరోసా కేంద్రం ద్వారా ఎరువులు తదితర అంశాలపై చర్చించారు. రైతు భరోసా సంక్షేమ పథకాలను ఎఒ రమేష్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి పలివెల మధు, నక్క సింహాచలం తదితరులు పాల్గొన్నారు.


నిర్ణీత సమయంలోపు ఇ క్రాప్ నమోదు

అయినవిల్లి రైతులు ప్రతి ఒక్కరు నిర్ణీత సమయములోపు ఇక్రాప్ నమోదు చేసుకోవాలని అయినవిల్లి జెడ్‌పిటిసి గన్నవరం శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి వై.శోభ అధ్వర్యంలో వ్యవసాయ సలహా మండల సమావేశం ఎఎబి ఛైర్మన్ కాకిలేటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎడిఎ ఎం.షంషి మాట్లాడుతూ వరి నాట్లు త్వరగా పూర్తి చేసుకోవాలని లేటుగా నాట్లు వేయడం వల్ల దిగుబడి తగ్గుతుందన్నారు. సమావేశంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎఇ మౌనిక, వ్యవసాయ విస్తరణ అధికారి మధు కుమార్ రైతులు, విఎఎలు, విహెచ్ఎలు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ అభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి-ఆలమూరు

చింతలూరు నూకంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె.గోపాలకష్ణ అన్నారు. శుక్రవారం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా తహశీల్దార్‌ను ఆలయ కార్య నిర్వాహక కార్యదర్శి ఎంఎస్ఆర్ కష్ణ, భాస్కర్ శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో ఆహ్వాన పలికి అమ్మవారి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. అలాగే అమ్మవారి వైభవాన్ని అడిగి తెలుసుకున్నారు. ఉగాది నుంచి నెలరోజుల పాటు జరిగే ఉత్సవాలపై తహశీల్దార్‌కు వివరించారు. ఆయన వెంట విఆర్‌ఒ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



నూకాంబిక సన్నిధిలో తహసిల్దార్ గోపాలకృష్ణ

పి.గన్నవరం టిక్కెట్‌ను ఏ పార్టీకీ కేటాయించలేదు

జడ్‌పి మాజీ చైర్మన్ నామన

ప్రజాశక్తి-మామిడికుదురు

టిడిపి, జనసేన పార్టీల మైత్రిలో భాగంగా పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థిత్వం ఇప్పటివరకు ఏ పార్టీకి పార్టీ అధిష్టానాలు కేటాయించలేదని పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి సహ సమన్వయకర్త నామన రాంబాబు తెలిపారు. మగటపల్లిలో శుక్రవారం ఆయన టిడిపి నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. టిడిపి, జనసేన పార్టీల అభ్యర్థుల కేటాయింపు పై వస్తున్న వదంతులను నమ్మవద్దని ఆయన సూచించారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సీట్ల కేటాయింపు పై త్వరలో వారి నిర్ణయాన్ని ప్రకటిస్తారని అన్నారు. అప్పటివరకు టిడిపి, జనసేన పార్టీలో నాయకులు, కార్యకర్తలు వేచి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో నాగాబత్తుల సుబ్బారావు, సిహెచ్.కిశోర్, నామనశ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వివరిస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఉప్పల గుప్తంలో ఎఐసిసి కో ఆప్షన్ సభ్యుడు చీకట్ల అబ్బాయి ఇంటి వద్ద శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకరరావు మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ, రాష్ట్రంలో వైఎస్ షర్మిల ల నాయకత్వాన్ని బలపరచి దేశంలోనూ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. సమావేశంలో అమలాపురం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మట్టా శివ ప్రసాద్, ఎపిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు అయితా బత్తుల సుభాషిని, మాచవరపు శివన్నా రాయణ, మహమ్మద్ ఇస్మాయిల్ అరీఫ్, నిమ్మకాయల నాగేంద్ర ప్రసాద్, సభ్యులు దోనిపాటి విజయలక్ష్మి, ముమ్మిడి వరం, అమలాపురం అసెంబ్లీ నియోజ కవర్గాల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.5 కోట్లతో విద్యుత్ పనులు

ప్రజాశక్తి-మండపేట



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని లోవోల్టేజ్, స్తంభాల మార్పిడి తదితర కారణాల నేపథ్యంలో రూ. 5 కోట్ల తో పనులు చేపడుతున్నామని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండోమెంట్ ద్వారా ఎస్‌సి, బిసి, మైనార్టీలున్న ప్రాంతాల్లో ఆలయాలను రూ.6.50 కోట్లతో అభివద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే 40 ఆలయాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రతిపక్షాలకు కనబడక పోవడం శోచనీయమన్నారు. నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలో గత టిడిపి హయాంలో చేసిన అభివృద్ధి, వైసిపి రద్దు చేసిన అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై మాట్లాడుతూ గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై ఏగ్రామంలో నైనా చర్చించేందుకు సిద్ధమన్నారు. కార్యక్రమంలో ఛైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఎంపిపి ఉండమట్ల శ్రీనివాస్, ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.